క్లుప్తంగా

టీయూసీఐ జిల్లా కమిటీ ఎన్నిక



రవి, అధ్యక్షుడు

తొర్రూరు: టీయూసీఐ జిల్లా నూతన కమిటీని డివిజన్ కేంద్రంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ జిల్లా ప్రథమ మహాసభలు ముగియగా నూతన కమిటీని నాయ కులు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కొత్తపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా బిల్లకంటి సూర్యం, ఉపాధ్యక్షు లుగా జక్కుల యాకయ్య, పాద్య బీకు, సహాయ కార్యదర్శులుగా కె. సంపత్, అర్వపల్లి వెంకన్న, కోశాధికారిగా పూజారి లచ్చయ్య ఎన్నికయ్యారు.

'వన మహోత్సవం' ప్రారంభం



మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని సమ్మర్ స్టోరేజీ కుంట వద్ద గురువారం వన మహోత్సవం ప్రారంభమైంది. మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్‌తో సహా మున్సిపా లిటీ సిబ్బంది, మెప్మా ప్రతినిధులు మొక్కలు నాటారు.

ఎస్పీని కలిసిన ఎస్సైలు



మహబూబాబాద్ రూరల్ : ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ ను ఏఎస్సై నుంచి ఎస్సైలుగా పదోన్నతి పొందిన సూరయ్య, విజయరాజు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి బొకే అందజేశారు.

మోదీతోనే దేశాభివృద్ధి



మహబూబాబాద్ అర్బన్: ప్రధాని మోదీతోని దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గోలి మధుసూ దన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మోదీ ప్రధానిగా పదవి చేపట్టి 11సంవత్సరాలు పురస్కరించుకుని గురువారం సమావేశం నిర్వహించారు. కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటే శ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వద్దిరాజు రామ చంద్రరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు క్యాజువల్ శ్యాంసుందర్ శర్మ, చీకటి మహేష్ గౌడ్, అశోక్ కుమార్, సందీప్ కుమార్ పాల్గొన్నారు.

8న దోస్త్ రిజిస్ట్రేషన్ గడువు ముగింపు

మహబూబాబాద్ అర్బన్: డిగ్రీ కోర్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అడ్మిషన్ల కోసం దోస్త్ రెండవ దశ అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 8తో ముగుస్తుందని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ల క్ష్మణ్ నాయక్ గురువారం తెలిపారు. వివ రాలకు 94403 43941, 99088 83319 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సుదర్శన చక్ర పునఃప్రతిష్ఠాపన

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని శ్రీవే ణుగోపాలస్వామి ఆలయంలో విమాన గోపు రంపై సుదర్శన చక్ర పునఃప్రతిష్ఠోత్సవ కార్య క్రమం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ గురువారం అంగరంగవైభవంగా జరిగింది. కార్యక్రమంలో యాజ్ఞికులు శ్రీమాన్ ఉత్పల శ్రీకృష్ణమాచార్యులు, ఆలయ పూజారి గౌతమ్ పురోహిత్, వేదపండితులు గౌతమ్, దత్తు, నిర్వాహకులు చాపల ఉషాబాపురెడ్డి, మొగిలి ప్రసాద్ రెడ్డి, సింగం మనోహర్, కొల్లూరి రవికుమార్ పాల్గొన్నారు.

బడిబాటను విజయవంతం చేయాలి



పెద్దవంగర: నేటి నుంచి జరిగే ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ వేణుమాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని పలుశాఖల అధికారులతో సమావేశం చేపట్టారు. పలు విభాగాల అధికారులతో శాఖ పరమైన విష యాలను చర్చించారు. కార్యక్రమంలో ఎం ఈఓ బుదారపు శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వై జర్ కవిత, ఏపీఎం రమణాచారి పాల్గొన్నారు.

బీటీ-3 విత్తనాలతో ముప్పే

- ఆరోగ్యానికి ప్రమాదకరం
- అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు



విత్తనాలు నాటుతున్న కూలీలు

పెద్దవంగర: గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది రైతు లు అనధికారికంగా ప్రభుత్వ అనుమతి లేని బీటీ-3 విత్తనాలు ఉపయోగిస్తున్నారు. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు ముఖ్యంగా కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తోంది. అధిక దిగు బడి వస్తుందని, కలుపు రాదని మభ్యపెట్టి కొందరు వ్యక్తులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. రాత్రి పూట లేదా తెల్లవారు జామున రహస్యంగా ఈ బీటీ -3 విత్తనాలను అమ్ముతున్నారు. ప్రభుత్వం నిషేధించిన ఈ పత్తి విత్తనాలను రైతులు కొనుగోలు చేయొద్దని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు.

విత్తనాలతో కలిగే నష్టాలు..

మండలంలో 26 గ్రామ పంచాయతీల పరిధిలో 19,680 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేయనున్నారు. వరి 13,100 ఎకరాల్లో వరి, 100 ఎకరాల్లో పెసర, 50ఎకరాల్లో వేరుశనగా, 30 ఎక రాల్లో కంది, తదితర పంటలు సాగు చేయనుండగా 6,400ఎకరాల్లో రైతులు పత్తిపంట సాగు చేయను న్నారు. బీటీ-3 పత్తి విత్తనాల సాగుతో పొలంలో పని చేసే రైతులకు పత్తి తీసే కూలీలకు చర్మం దురద, అలర్జీలు వచ్చి స్కిన్ కేన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కేవలం రూ.300కూలీ కోసం వెళ్లే లక్షల రూపాయలు వైద్య ఖర్చులు అవుతాయని, దీంతో పూర్తిగా ఆరోగ్యం దెబ్బతింటుంది. మార్కెట్‌లో ఎన్నో రకాల పత్తి విత్తనాలు ప్రభుత్వ అనుమతితో బిల్లుతో విక్రయిస్తున్నారు. బీటీ-3 విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది అనే విషయాన్ని రైతులు గమనించాలి. వాటితో మానవాళికి ఎంత ప్రమా దమో అర్థం చేసుకోవాలని వ్యవసాధికారులు చెబుతున్నారు. వీటి వాడకంతో ఒక వ్యక్తికో కుటుం బానికో మాత్రమే పరిమితం కాదని మొత్తం గ్రామా నికే ముప్పు వచ్చే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. గ్రామాలలో నిషేధిత పత్తి విత్త నాలు ఎవరైన విక్రయిస్తే వ్యవసాయాధికారులకు సమాచారం అందజేయాలి. ఈ విత్తనాలను రైతు లు, కూలీలు పూర్తిగా తిరస్కరించాలి. రైతులంతా సమష్టిగా విత్తనాలు అమ్మేవారికి సహకరించవద్దని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు.

రైతులు మోసపోవద్దు



బీటీ-3 విత్తనాలను కొను గోలు చేసి రైతులు మోస పోవద్దు. ఈ విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది. విత్తనాల సాగుతో రైతు లకు, వ్యవసాయ కూలీలకు పలు వ్యాధులు వచ్చే అవకాశం ఉం ది. మానవాళికి ఎంత ప్రమాదమో రైతులు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎవరైన నిషేధిత విత్తనాలను విక్రయిస్తే వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులకు తెలియజేయాలి.

- గుగులోతు స్వామి నాయక్, ఏఓ, పెద్దవంగర

గిరిజనేతరులకు సైతం పట్టాలు ఇవ్వాలి



గార్ల: గోపాలపురం రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆర్డీఓ కృష్ణవేణి

గార్ల: ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతర రైతులకు సైతం భూభారతి చట్టం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని రైతు సదస్సులో రైతులు రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. గురు వారం మండలంలోని రాంపురం, గోపాలపురం గ్రామాల్లో జరిగిన సదస్సులను మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి ఆకస్మికంగా సందర్శించి, దర ఖాస్తుల తీరు తెన్నులను పరిశీలించారు. గిరిజనేతర రైతుల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆర్డీఓ రైతులకు హామీ ఇచ్చారు. రాంపురంలో 51 దరఖాస్తులు, గోపాలపురంలో 121 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ ఆర్.శారద వెల్లడించారు.

నెల్లికుదురు: భూభారతి రెవెన్యూ సదస్సులల్లో మూడో రోజు మండలంలోని నర్సింహులగూడెం 36, కాచికల్‌లో 10దరఖాస్తులు అందాయని తహసీల్దార్ చందా నరేష్ తెలిపారు.

గూడూరు: మండలంలోని బొద్దుగొండలో 173 మంది, అప్పరాజ్‌పల్లిలో 248 మంది సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దార్ నాగభవాని తెలిపారు.

మహబూబాబాద్ అర్బన్: గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసు కోవాలని డిప్యూటీ తహసీల్దార్ కె.నాగరాజ్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని జామండ్లపల్లిలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి, వెన్నారం సదస్సులో 308 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ఇమ్మానియల్ తెలుపగా, ముల్కలపల్లిలో 48 దరఖాస్తులు వచ్చినట్లు డీటీ వీరన్న తెలిపారు.

కురవి/బయ్యారం: భూ భారతి రెవెన్యూ సద స్సులో అధికారులు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆయా సదస్సుల్లో సీరోలు తహసీల్దార్ పున్నంచందర్, బయ్యారం తహసీల్దార్ నాగరాజు, నాయబ్ తహసీల్దార్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

హామీతో కార్మికుల సమ్మె విరమణ



సమ్మెలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

మహబూబాబాద్: మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఐదునెలల పెండింగ్ వేత నాల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, బి.అజయ్‌సారథిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ల ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వేతనాలు రాక పారిశుద్ధ్య కార్మికులు అవస్థలు పడుతున్నార న్నారు. వేతనాలు తక్షణమే విడుదల చేయకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిషనర్ రాజేశ్వర్ పెండింగ్ వేతనాలు విడుదల చేయిస్తానని హామీ ఇవ్వడంతో సమ్మె విరమిం చారు. కార్యక్రమంలో నాయకులు నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, రేషపల్లి నవీన్, శ్రీనివాస్, మధుసూదన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించాలని రైతుల ఆందోళన



హైవే పనుల వద్ద ఆందోళన చేస్తున్న బాధిత రైతులు

కేసముద్రం: తమ పంటపొలాల మీదుగా వచ్చే వరద నీరు చెరువులోకి వెళ్లేందుకు గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుపై కల్వర్టును నిర్మించాలంటూ రైతులు ఆందోళనకు దిగిన సంఘటన మండలంలోని మహ ముద్‌పట్నం గ్రామంలో గురువారం చోటుచేసుకుం ది. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లా డుతూ.. గ్రామ సమీపంలోని చెరువులోకి ఎస్సా రెస్పీ కాల్వ నీళ్లు, వర్షపు నీళ్లు పంటపొలాల మీదుగా వచ్చే మార్గంలోనే గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు చేస్తున్నా రని, దీంతో చెరువులోకి నీళ్లు వచ్చే పరిస్థితి ఉండ దని, ఇప్పటికైనా వరదనీరు వచ్చే విధంగా రోడ్డుపై కల్వర్టును నిర్మించాలని వారు డిమాండ్ చేస్తూ, రోడ్డు పనులను అడ్డుకున్నారు. దీంతో అక్కడికి చేరుకున్న సైట్ ఇన్‌చార్జ్ శ్రీరామ్ కల్వర్టును నిర్మిస్తా మని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు.

నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి



మాట్లాడుతున్న ఉపేందర్

బయ్యారం: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చి న నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కుంట ఉపేందర్ డిమాండ్ చేశాడు. బయ్యారంలోని సీపీఎం కార్యాల యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు లేబర్‌కోడ్‌ల అమ లుతో కార్మికుల పనిగంటలు పెరగడంతోపాటు యూనియన్లు, సమ్మెలు చేసుకునే హక్కులు లేకుం డా చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, నాయకులు మోహన్, యాకూబ్, మల్లికాంబ, లతీఫ్, షిలార్, వెంకన్న పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మహబూబాబాద్: రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్ చేశాడు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసం దర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌కు సాగు ప్రణాళిక సక్రమంగా తయారు చేయ లేదన్నారు. నాణ్యమైన విత్తనాల కంటే నకిలీ విత్త నాలు రైతులకు ప్రైవేట్ వ్యాపారులు అంటగడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. పంటలకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో గుజ్జు దేవేం దర్, వెంకటేశ్వర్లు, ఐలయ్య, మురళీకృష్ణ, బాబన్న, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కనుల పండువగా కల్యాణ మహోత్సవాలు



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కురవి: వేములవాడ శ్రీ రాజరాజేశ్వస్వామి ఆలయం అనుబంధంగా ఉన్న సీరోలు మండల కేం ద్రంలోని శ్రీ శివపార్వతుల, శ్రీ వేంకటేశ్వరస్వామి అలివేలు మంగ, పద్మావతి గార్ల 28వ కల్యాణ మహోత్సవాలు గురువారం కనులపండువగా జరిగాయి. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ హర్షవ ర్ధన్‌రెడ్డి, కురవి వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ కొర్పు రవీందర్‌రెడ్డి, సీరోలు తహసీల్దార్ పున్నంచం దర్, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సమత, ఆలయ అర్చ కుడు సంతోష్, వేదపండితులు శ్రీనివాసశర్మ, శివ ప్రసాద్ శర్మ, మురళీ శర్మ, జగన్మోహన్ శర్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కాగా కల్యాణాల అనంతరం హుండీ లెక్కింపు చేశారు. రూ.56,790 భక్తులు తమ కానుకలను సమర్పించుకున్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

మరిపెడ రూరల్: మూడు నెలలుగా కారు చీకట్లో బిక్కుబిక్కు మంటు మగ్గుతున్నామని మరిపెడ మండలం బుర్హాన్‌పురం దళితకాలనీ వాసులు ఆరోపించారు. ఈమేరకు బుధవారం బుర్హాన్‌పురం గ్రామ దళిత కాలనీలో రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీలో వీధి దీపాలు వెలగక మూడు నెలలు దాటిందన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే దళిత కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు వేడుకు న్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు గుగ్గిళ్ల ప్రవీణ్‌కుమార్, పోలెపంగు సందీప్, చింత ప్రదీప్ కుమార్, చింత గణేశ్, మహేష్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి



కేసముద్రం: ఇనుగుర్తి మొక్క నాటుతున్న ఫారెస్టు అధికారులు



మహబూబాబాద్: మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్



మరిపెడ: మొక్క నాటుతున్న కమిషనర్ నరేష్‌రెడ్డి



మహబూబాబాద్ అర్బన్: వేడుకలు నిర్వహిస్తున్న కాళోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

మహబూబాబాద్: పర్యావరణ పరిరక్షణలో భాగం గా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మున్సిపల్ పరిధిలోని శనిగపురం గ్రామ శివారు లోని గ్రీన్ ల్యాండ్‌లో మొక్కలు నాటారు. కార్యక్ర మంలో మెప్మా డీఎంసీ విజయ, పర్యావరణ అధికారి గుజ్జు క్రాంతి పాల్గొన్నారు.

మరిపెడ: మొక్కలను పెంచడం ద్వారా పరిశుద్ధ మైన ఆరోగ్యం కలుగుతుందని పురపాలక సంఘం కమిషనర్ నరేష్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మరిపెడలోని ఎస్సార్‌టీ వెంచర్‌లో గురువారం మొక్కలు నాటారు. కార్యక్ర మంలో మేనేజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు పాల్గొన్నారు.

కేసముద్రం: పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని ఎఫ్ఆర్ఓ విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సక్రాం, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆ ర్‌స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ దినోత్సవం వేడుకలు గురువారం నిర్వహించారు. కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు దోలి సత్యనారాయణ, సభ్యులు శ్రీనివాస్, లక్ష్మయ్య, విష్ణువర్ధన్, రవీందర్, హట్యానాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వేడుకలు ఘనంగా నిర్వహించాలి

నెహ్రూసెంటర్: జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిం చాలని జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మ నగర్‌లో ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లాలోని అన్ని మండ లాలకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. ఈ సమావే శంలో పాలెపాక ప్రవీణ్, సురుగు ఐలయ్య, శాగం టి రమేష్, ఎండి.రజియా, రేణుక పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కురవి: రాబోయే వర్షాకాలంలో వైద్య సిబ్బంది, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ వీరబాబు, పీహెచ్‌సీ వైద్యురాలు విరాజిత అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వ హించారు.

ప్రహరీ నిర్మించాలి

గార్ల: గార్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ నిర్మించాలని కళాశాల విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రహరీ లేకపోవడంతో పశువులు, పందు లు కళాశాల ఆవరణంలో తిరుగుతూ మల విస ర్జన చేయడంతో దుర్గంధం తట్టుకోలేక పోతున్నా మని విద్యార్థులు పేర్కొంటున్నారు.

మండల అధ్యక్షుడిగా నాగేశ్వర్‌రావు



డోర్నకల్: మాలమహానాడు మం డల అధ్యక్షుడిగా గొల్లచర్లకు చెం దిన పగిడిపల్లి నాగేశ్వర్‌రావు నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ తెలిపారు.

గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి మృతి

కురవి: తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోగుల శ్రీనివాస్(55) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. మండలంలోని రాజోలు గ్రామం లో ఆయన మృతదేహంపై సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీయుడబ్ల్యూ జే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సురేష్, బండారి రమేష్, కత్తి వీరన్న, కరణం రాజన్న, బుడమ వెంకన్న పాల్గొన్నారు.

విత్తనాల బారి నుంచి ఊరిని కాపాడుకుందాం

మరిపెడ రూరల్: కేన్సర్ కారకాలు కలిగిన, ప్రభుత్వ నిషేధిత బీటీ-3 విత్తనాలు వేయకుండా ఊరును కాపాడుకుందామని వీరారం రైతు వేదిక సెక్టార్ ఏఈవో శ్వేత సూచించారు. బీటీ-3 విత్త నాలు నాటేందుకు వెళ్లిన కూలీలకు కూడా కేన్సర్ ముప్పు వాటిల్లే దుస్థితి నెలకొందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



కురవి: ఇళ్లు లేని నిరుపేదల కల ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుతుందని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. గురువారం సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. కార్యక్రమంలో కురవి, సీరోలు మండల అధ్యక్షులు అంబటి వీరభద్రంగౌడ్, కొం డపల్లి కరుణాకర్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, సురేష్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

మరిపెడ రూరల్: ఇటీవల వెలువడిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా ఎస్టీ కేటగిరిలో 63వ ర్యాంక్ సాధించిన మండంలోని లచ్చతం డాకు చెందిన గుగులోతు కిస్టు-సుజాతల దంప తుల కుమార్తె గుగులోతు సోనియాను గురువారం పలువురు అభినందించారు.

మూతబడిన పాఠశాలలను తెరిపించాలి

మహబూబాబాద్ అర్బన్: గిరిజన జనాభా అధికం గా గల జిల్లాలో గత సంవత్సరం 167 ప్రభుత్వ పాఠశాలను మూసివేశారని ఈసారైన బడిబాటలో మూసి ఉన్న ప్రభుత్వ బడులను తెరిపించాలని టీపీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ మైన శ్రీనివాస్ అన్నారు. జిల్లాల్లో మూసివేసిన ప్రభుత్వ బడు లను గురువారం టీపీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ మైన శ్రీనివాస్ సందర్శించి మాట్లాడారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి

నెల్లికుదురు: బడిబాటలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఈఓ రాందాస్ హెచ్ఎంలను కోరారు. ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఎంఈఓ మాట్లాడారు.

నత్రజని శాతం తగ్గిస్తే మేలు

దంతాలపల్లి: రైతులు తమ పంట భూములలో నత్రజని(యూరియా)ను మోతాదుకు మించి వాడుతున్నారని, అధిక నత్రజని వాడకం తగ్గిస్తేనే వ్యవసాయ భూములకు మేలు కలుగుతుందని పొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం మల్యాల కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవే త్తలు అన్నారు. మండలకేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, బట్టునాయక్, ఏఓ వాహిని, ఏఈఓ దీక్షిత్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

రైళ్లపై రాళ్లు రువ్వితే కఠిన చర్యలు



మహబూబాబాద్ రూరల్: ఆకతాయిలు రైళ్లపై రాళ్లు రువ్వితే రైల్వే శాఖ పక్షాన కఠిన చర్యలు తీసు కుంటామని మహబూబాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్సై సుభాని అన్నారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని శివారు కాలనీల్లో ఆర్పీఎఫ్ పోలీసులు రైల్వే భద్రత అంశాలపై స్థానిక ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. రైల్వే నిబంధ నలు అతిక్రమించిన వారిపై దక్షిణ మధ్య రైల్వే ఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

సన్నబియ్యం పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమే

మరిపెడ రూరల్: రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసేది కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు. ఒకేసారి మూడు నెలల సన్నబియ్యం పథకంలో భాగంగా గురువారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో డీలర్ అబీబుద్దీన్ రేషన్ షాపును రాంబాబు సందర్శించారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

బయ్యారం: కుమారులు లేని తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన ఘటన గురువారం బయ్యారం లో చోటుచేసుకుంది. బయ్యారానికి చెందిన గాడి పెల్లి వీరయ్యకు కవిత, సంధ్య, సౌజన్య సంతానం . వీరయ్య అనారోగ్యంతో మృతి చెందగా రెండో కుమార్తె సంధ్య తలకొరివి పెట్టింది.

పోడు రైతుల ఆందోళన



పోడు రైతుల హక్కు పత్రాలను పరిశీలిస్తున్న ఫారెస్టు అధికారులు

గూడూరు: మండలంలోని బొల్లెపల్లి శివారులో ఐదేళ్లు గా పోడు సాగు భూము లపై ఫారెస్టు అధికారుల అడ్డగింత, రైతులు ఆందోళ నతో వారిని తిప్పి పంపిస్తు న్నారు. ఈ క్రమంలో గుర వారం ఫారెస్టు బీట్ ఆఫీసర్లు సాగు కోసం దున్నుతున్న పోడు రైతుల తో వాగ్వాదానికి దిగి అడ్డుకోబోయారు. ప్రతీ సంవత్సరం ఇదే తంతు జరుగు తుందని, పోడు రైతులకు హక్కు పత్రాలు ఇస్తామని చెప్పుతున్న ప్రభుత్వం ఇవ్వడంలేదని, సాగు రైతులకు పోడు హక్కు పత్రాలు ఇప్పించాలని కోరారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ :
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
ఐ. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646